వారంలో ఫ్లైఓవర్‌ను ప్రారంభించాలి

కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్యే

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : అంబర్‌పేటలో నిర్మించినఫ్లైఓవర్‌ను వారం రోజుల్లో అధికారులు ప్రారంభించాలని, లేదంటే తామే కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో ఆరేండ్లుగా ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సర్వీసు రోడ్ల సంగతి అధికారులు పట్టించుకోవడం లేదని, చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని చెబుతూ సాగదీస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అవసరాల కోసం వెంటనే ఫ్లైఓవర్ పై నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించాలని ఆయన న్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావులు కలిసి రావాలని కోరారు. ప్రజల కష్టాలు తీరాలంటే అందరం ముందుకు వచ్చి అధికారులపై వత్తిడి తేవాలని, లేదంటే వారం రోజులు చూసి తామే కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

గోల్నాక ,ఫిబ్రవరి 18: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. డివిజన్ లోని న్యూ పటేల్ నగర్ లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సానికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుల గణన రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి


ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

కాచిగూడ, ఫిబ్రవరి 18: కుల గణనను ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కులగణనపై మాజీ రాజ్య సభ సభ్యుడు హనుమంతరావుతో కలిసి నెహ్రూనగర్‌లో ఇంటింటికీ వెళ్లి సర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన రీసర్వేలో ఎన్యుమరేటర్లు పూర్తిస్థాయిలో వివరాలను సేకరించి పొందుపరచాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకు కొనసాగు తుందన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, అఫ్సర్ నవాబ్ జాహీ, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, పోలినేని రామ్మోహన్ రావు, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, జమీర్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న బంగారం ఏమైంది

కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 18: తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట ఎస్. ఆర్. జి.ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, బి. పద్మ, తాసీల్దార్ వీర బాయితో కలిసి 194 మందికి మంజూరైన రూ. కోటి 90 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి లక్ష రూపాయలు నగదు తో పాటు తులం బంగారం అందిస్తామని తప్పుడు వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దాదాపు రేవంత్ రెడ్డి పరిపాలన చేపట్టి ఏడాదికి పైగా అవుతున్న తులం బంగారం ఎక్కడికి పోయిందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన నాయకుడని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రచారాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మొండి చూపించారని అన్నారు. ఇక నైనా కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వకపోతే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

ఫ్లైఓవర్ పనుల పరిశీలన

అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

అంబర్‌పేట, ఫిబ్రవరి 18: అంబర్‌పేటలో నిర్మితమవుతున్న ఛేనంబర్ ఫ్లైఓవర్ పనులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మంగళవారం ఉదయం పరిశీలించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, ఆర్ అండ్‌బీ ఈఈ ధర్మారెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తదితరులతో కలిసి మొదట గోల్నాక చర్చి నుంచి నడుచుకుంటూ అంబర్‌పేట ముక్రం హోటల్ వరకు వెళ్లారు. నిర్మాణం తీరును పరిశీలించారు. ముక్రం హోటల్ దగ్గర రోడ్డుకు ఆనుకొని మసీదు ఉండడంతో మసీదు గోడ తొలగింపు విషయమై మసీదు ప్రతినిధులతో చర్చించాలని, గోల్నాక వద్ద చర్చికి ఎదురుగా ఉన్న గ్రేవ్‌యార్డు విషయమై కూడా చర్చించాలని ఈఈకి చెప్పారు. ఈఈ రమేశ్, అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య, మహేశ్, బాబు, ఏఎంఓహెచ్ డా.హేమలత తదితరులు ఉన్నారు.

23న ఉచిత వివాహ పరిచయ వేదిక

కాచిగూడ, ఫిబ్రవరి 18: ఉచిత వివాహ పరిచయ వేదికలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విశ్వబ్రహ్మణ యువతి, యువకుల కోసం ఈ నెల 23వ తేదీన సంఘమిత్ర డిగ్రీ కళాశాల, అంబేద్కర్ జంక్షన్ దగ్గర భూపాలపల్లిలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 వరకు వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వివాహ పరిచయ వేదికల్లో యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు 9848199744,9491888266 సంప్రదించాలని కోరారు.

బతుకమ్మకుంట పునరుద్ధరణ పనులు షురూ..

బతుకమ్మకుంటను తవ్వుతున్న హైడ్రా అధికారులు

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : అంబర్‌పేట మండల పరిధిలోని బతుకమ్మ కుంటను పునరుద్ధరించే క్రమంలో తవ్వకాలను జరుపుతున్నది. లారీలను పెట్టి మట్టిని తరలిస్తున్నారు. అయితే తవ్వకాల్లో మంగళవారం కొద్దిలోతులోనే నీళ్లు బయటకు వచ్చాయి. అంబర్‌పేట మండలం, బాగ్‌అంబర్‌పేట డివిజన్ సర్వే నెంబర్ 563లో 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మకుంట ఉంది. బఫర్‌జోన్‌తో కలిపి మొత్తం 16.13 ఎకరాల వైశాల్యంలోఈ కుంట విస్తరించి ఉంది. తాజా సర్వే ప్రకారం ఇక్కడ 5.15 ఎకరాల్లోనే బతుకమ్మకుంట టుందని తేల్చారు. స్థానికంగా ఉండే మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు గత కొన్నేళ్లుగా ఈ కుంటను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. హైడ్రా ఏర్పడిన తర్వాత కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బతుకమ్మకుంటకు కూడా ఆహ్వానించారు. కమిషనర్ కుంటను సందర్శించి స్థానికులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వెంటనే కుంట పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీనిపై స్థానిక నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి అది కుంట కాదు...ప్రైవేటు వ్యవసాయ స్థలమని, తాను అగ్రిమెంట్ చేసుకున్నానని హైకోర్టును ఆశ్రయించారు. కింది కోర్టుకు వెళ్లాలని హైకోర్టు సూచించింది. దీంతో హైడ్రా రెండు రోజుల క్రితం పనులు చేపట్టింది.

రేవంత్‌రెడ్డిది హిందువులపై సవతి తల్లి ప్రేమ

అబిడ్స్, ఫిబ్రవరి 18 : రంజాన్ పను పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగులు సాయంత్రం 4 గంటల కల్లా కార్యాలయం నుంచి వెళ్లిపోయేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం సర్కులర్ జారీ చేయడం పట్ల గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విడుదల చేసిన ఒక వీడియోలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హిందువుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ముస్లింలు సాయంత్రం నాలుగు గంటలకు వెళ్ళిపోయేలా ఎలా అనుమతిస్తారని ఆయన ప్రశ్నించారు. హిందువుల నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల పట్ల ఆంక్షలు విధించే ప్రభుత్వం వారికి ఎలా అనుమతిస్తుందని అన్నారు. శ్రీరామనవమి, ఉగాది పండుగల సందర్భంగా డీజే లను వాడితే కేసులు పెడున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలికి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు



తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆశీర్వచనాలను తీసుకొని కేసీఆర్‌కు గోమాత విగ్రహాన్ని బహూకరించారు.

– అబిడ్స్ ఫిబ్రవరి 18

దేశానికే స్ఫూర్తినిచ్చేలా.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎర్రవల్లి లోని ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్ కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. **– అబిడ్స్ ఫిబ్రవరి 18**

మెథడిస్ట్ కళాశాలలో ఒక్కరోజు వర్క్ షాప్

అబిడ్స్, ఫిబ్రవరి 18 : మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కరోజు వర్క్ షాప్‌ను నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో యువ ఇంజినీర్లు , శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూఢిల్లీకి చెందిన ఐయూఏసీ డైరెక్టర్ ఎల్క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీర్ వీవీవీ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు జి.బెనకోప్, డైరెక్టర్ ఎం.లక్ష్మీపతిరావు, ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ శ్రీనివాస్ బాబా, వర్క్ షాప్ హెచ్ ఓడీ కన్వీనర్ డాక్టర్ అనూరాధ, కోఆర్డినేటర్లు డాక్టర్ కోడుమూరి వీరభద్రరావు, డాక్టర్ ఏ అరుణ్ కుమార్, విద్యార్థులు, యువ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు

అంతర్జాతీయ రాజకీయాలు మారుతున్నాయి

అంతర్జాతీయ రాజకీయాలు వేగంగా మారుతున్నాయని, పశ్చిమ దేశాల నుంచి తూర్పు దేశాలకు ఆర్థిక శక్తి మారుతుందని పాలిషియా రిసర్చ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ సంజయ్ పులిపాక అన్నారు. మంగళవారం కోఠి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సెమినార్ హాల్లో నిర్వహించిన 'భారత విదేశాంగ విధానం అవకాశాల మరియు సవాళ్ళు' అనే అంశంపై గెస్ట్ లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజనీతి శాస్త్రవిభాగ అధిపతి డాక్టర్ ఆడెపు రాజేశ్వర్ అధ్యక్షత వహించారు. సహచార్యులు దివ్య, సోనియారాజ్, డాక్టర్ రమన్ కుమార్, డాక్టర్ విప్లోవ్‌బాబుడాక్టర్ తేజస్విని, నూరిన్, డాక్టర్ రాణి, డాక్టర్ తుల రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

– సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 18

ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్‌ను అమలు చేయాలి

కాచిగూడ ఫిబ్రవరి 18: ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ అమలు చేయాలని తెలంగాణ ఆర్థిక మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాది డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌లో క్రీమీలేయర్‌ను అమలు చేయాలని మంగళవారం కార్యాలయం ఒకరోజు దీక్షను కిరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుప్రీం కోర్ట్ ధర్మాసనం, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం సూచించిన క్రీమీలేయర్‌ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కో ఇటీవల వర్గీకరణకు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదిగ మేధావుల సంఘం అధ్యక్షుడు ఏ రాజే ందర్ కళ్యాణ్ ప్రేమ్ రాజ్, కె రాజు, జగదీశ్, కె. రాజేందర్,శ్రీధర్, రమేశ్, అంజని తదితరులు పాల్గొన్నారు

షాదీముబారక్ కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తున్నామని యాకుత్పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అన్నారు. బండ్లగూడ చార్మినార్ మండలాల పరిధిలో మంజూరైన 96 షాదీ ముబారక్, 29 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మె రాజ్‌మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముజఫర్ హుస్సేన్, షఫత్ అలీ, అలందర్ వజాయి తదితరులు పాల్గొన్నారు.

– చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 18

కూలిన నాలా వద్ద సీపీఎం నాయకుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 18 : గోషామహల్ చాక్నావాడి ప్రాంతంలో వెడల్పైన నాలా పై నిర్మిస్తున్న స్లాబ్ లు తరుచుగా కూలిపోతునన్న తరుణంలో ప్రజల ప్రాణాపాయ స్థితికి గురయ్యే ప్రమాదముందని సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గోషా మహల్ చాక్నావాడిలో నాలా పై కప్పు కూలిన ప్రాంతంలో జిల్లా మరియు స్థానిక సీపీఎం నాయకులతో కలిసి చేపట్టిన నిరసనకు ఆయన హాజరై మాట్లాడుతూ గడిచిన కొద్ది కాలం లోనే 4 దఫాలు ఈ నాలా పై వేసిన స్లాబ్ లు కూలిపోయాయని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆనంద భైరవి సాంస్కృతిక సేవా సంస్థ వార్షికోత్సవం

శ్రీకృష్ణను మెమెంటోతో సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి18 : తెలంగాణ ప్రభుత్వం, పర్యాటక శాఖ మురియు భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఆనంద భైరవి సాంస్కృతిక సాంఘిక సేవా సంస్థ 13వ వార్షికోత్సవం, సినీ సంగీత విభావరిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా ప్రముఖ సినీ గేయరచయిత , దర్శకులు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, బొడ్డు అశోక్, ఆకెళ్ల రాఘవేంద్ర, రాగమయి కోపల్లె ,చంద్రశేఖర్ గొర్తి, అడ్వకేట్ శ్రీనివాస రామనుజాచార్యులు,సినీనేపధ్య గాయని, అంతర్జాతీయ గాయని శారదాసాయిలు విచ్చేసి జ్యోతిప్రజ్వలనం చేసి సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు ముందు ప్రఖ్యాత సినీనేపధ్యగాయకులు శ్రీకృష్ణ, శ్రీరాము, శారదాసాయి బృందంచే ఆలపించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది.

నివాళి..

అబిడ్స్, ఫిబ్రవరి 18 : వాటర్ వర్క్స్‌హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై శివరేజీ బోర్డు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు డి. అశోక్ మృతి బాధాకరమని వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్ అన్నారు. అశోక్ హఠాన్మరణం పొందడంతో జవహర్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేవం పై పుష్ప గుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హరి శంకర్, సెక్షన్ మేనేజర్ రాజేందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. లక్ష్మీనారాయణ, ఎ. ఉదయ్ కుమార్, ఎం. ప్రేమ్ కుమార్, వి. వినయ్ కుమార్, పి. ధనరాజ్, జగన్, నర్సింగ్‌రావు, జ్ఞానేశ్వర్, జమీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కార్వాన్, ఫిబ్రవరి18 : గంజాయి తరలిస్తున్న ఓ యువకుడిని టప్పాచబుత్రా పోలీసులు అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కుల్సుంపురా ఏసీపీ మహ్మద్ మునావర్ తెలిపిన ప్రకారం.. బాపట్లకు చెందిన పల్లపాటి నరేందర్ అలియాస్ నాని(21) విశాఖపట్నంకు చెందిన గంజాయి సరఫరా చేసే రామ్ సింగ్ నుంచి ఫిబ్రవరి 10వ తేదీన లక్ష రూపాయలు చెల్లించి 5 కేజీల గంజాయిని కొన్నాడు. అనంతరం నగరానికి చేరుకొని 1.5 కేజీల గంజాయిని విక్రయించాడు. తన వద్ద మిగిలి ఉన్న 3.5 కేజీల గంజాయి విక్రయించేందుకు టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు కార్వాన్ చౌరస్తాలో గంజాయితో ద్విచక్రవాహనంపై వెళుతున్న నరేందర్‌ను అదుపులోకి తీసుకొన్నారు.అతని నుండి 3.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీతెలిపారు. ఈ కేసులో ఏ1 గా రామ్ సింగ్, ఏ2 గా నరేందర్, ఏ3 గా చోటు సింగ్, ఏ4 గా చిన్నా బాయ్, ఏ5 గా చోటులు ఉన్నారని తెలిపారు.

దొంగల ముఠా అరెస్ట్

మెహిదీపట్నం ఫిబ్రవరి 18 : కెమెరాలు దొంగిలించి అమ్ముకుంటున్న ఏడుగురు దొంగల ముఠాను మాసబ్ ట్యాంక్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. వీరి వద్ద నుంచి రూ.2.11 లక్షల విలువచేసే కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ పరశురాం తెలిపిన ప్రకారం.. దాసి వంశీ ఫోటోగ్రాఫర్. తన మిత్రులు ముజామీల్ ఫరాజ్, సతీష్ రోనీత్ మాలిక్, పరిఖీ యత్ దాస్, జే రఘుబాబు, ఆకాశ్‌సింగ్ లతో ముఠాగా ఏర్పడి కెమెరాలను దొంగిలించి ఓఎల్ఎక్స్ లో అమ్ముతున్నారు. జనవరి 31వ తేదీన జూబ్లీహిల్స్ లో దాస వంశీ తన మిత్రులతో కలిసి కెమెరాలను దొంగలించి ఓఎల్ఎక్స్ లో పెట్టాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలో దిగిన మాసబ్ ట్యాంక్ పోలీసులు విచారణ చేపట్టి మంగళవారం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, ఫిబ్రవరి 18: మతిస్థిమితం లేని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు తెలిపిన ప్రకారం చార్మినార్‌కు చెందిన అల్లాఉద్దీన్‌కు మతిస్థిమితం లేదు. సోమవారం రాత్రి ఫలక్‌నుమా–బుద్వేల్ రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సింగరేణి సేవా సమితి స్టాల్ కు ద్వితీయ బహుమతి

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 18 : నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్‌లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ను ఏర్పాటు చేయగా.. ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. నుమాయిశ్‌లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీ శ్రీకాంత్ లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్కు అందజేశారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిశ్‌లో దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిశ్‌లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

35 లక్షల మందికి అన్యాయం చేయొద్దు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సుల్తాన్ బజార్ ఫిబ్రవరి 18: తెలంగాణలోని 35 లక్షల మంది మాలలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేయొద్దని తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు జి. చెన్నయ్య బేర బాలకిషన్, చెరుకు రామచందర్ లు అన్నారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను వారు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జేఏసీ నాయకులు కరణం కిషన్, గోపోజు రమేష్, బూర్గుల వెంకటేశ్వర్లు, మన్యం శ్రీధర్, జంగా శీను, విశాల్,ఆవుల సుధీర్,చేతన్ షేక్ పేట సత్యనారాయణ, నాలుకల నర్సింగరావు,జంగ్లీ కిషన్,రామకృష్ణ, గాంధీభవన్ రవిలతోపాటు 100 మంది మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ విషయమై టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరగకుండా.. ఏక సభ్య కమిషన్ కూడా నెల రోజులు పొడిగించామని.. కుల గణనలో కూడా. బీసీల తో పాటు ఎస్సీలకు సర్వే చేయిస్తామని అన్ని విధాల ఆలోచించి.. అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

చీకటి నుంచి వెలుగులను పంచిన జ్ఞాన యోధుడు భాగ్యరెడ్డి వర్మ

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గంటా చక్రపాణి

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 18 : ఆది హిందూ భవన్ వ్యవస్థాపకుడు ఆశయాలను సమాజంలోని మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి అన్నారు. మం గళవారం చాదర్ఘాట్ లోని ఆది హిందూ భవన్ హాల్లో ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ మదారి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి సందర్భంగా మెమోరియల్ లెక్చర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. భాగ్యరెడ్డి వర్మ మెమోరియల్ రెస్ట్ ప్రెసిడెంట్ బాల నరసింహ, ట్రస్టీ జ్ఞాన ప్రకాశ్,ఉపాధ్యక్షులు నరసింహ, సత్యనారాయణ, కార్యదర్శి అజయ్ గౌతమ్, కరస్పాండెంట్ శ్రీలత గౌతమ్తో పాటు ట్రస్టీలు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలకు కాలనీలలో బస్తీలలో సీవరే జీ పైపు లైన్లను నిర్మించి ఇవ్వడానికి జీహెచ్ఎంసీ సర్కిల్–12 అధికారులు కృషి చేస్తున్నారు. నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో మంగళవారం మె హి ది పట్నం డివిజన్ లోని సంతోష్ నగర్ కాలనీలో సేవరే జ్ లైన్ నిర్మాణ పనులను జల మండలి చేపట్టారు. ఈ పనులను ఎంఐఎం నాయకులు సమీఉల్ల పర్యవేక్షించారు.

– మెహి దీపట్నం ఫిబ్రవరి 18

27న కొరివి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ

కాచిగూడ, ఫిబ్రవరి 18: ఆధ్యాత్మికత చింతనతో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశ్ అన్నారు. మంగళవారం కాచిగూడలోని సేవా సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 27వ తేదీన కొరివి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల కోసం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రనాయక్, ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఈఓ సత్యనారాయణ, ఆలయ కమిటీ ట్రస్ట్ సభ్యులు,రెవెన్యూ, తాసీల్దార్‌అధికారుల సహకారంతో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి కొరివికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లి మహా అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల మల్లికార్జున్, కాసుల రమణ, చంద్రుడు, సతీశ్‌కుమార్, దేవేందర్, సిండంరెడ్డి, హరిబాబు, సాయికిరణ్, కిషోర్, కె.వినోద్‌కుమార్, విజయ్‌పటేల్, ఆనంద్, శోభారాణి, విజయభారతి, శ్వేత, ప్రసంతి,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలి

కాచిగూడ, ఫిబ్రవరి 18: ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకుర్చడానికి సిబ్బంది కృషి చేయాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత అన్నారు. ఎండీ సజ్జనార్ అదేశాల మేరకు కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు ఆధ్వర్యంలో 'ఫవర్' అనే కార్యక్రామాన్ని మంగళవారం కాచిగూడ, బర్కత్‌పుర డిపోలో ఆర్ఎం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఆర్ఎం సుచరిత హాజరై మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బర్కత్‌పుర డిపో మేనేజర్ మంజులు, శ్రీనివాసులు, అయోధ్యరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించండి



ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఎంఐఎం శాసనసభ పక్ష నేత చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గంలోని 223 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ తో కలిసి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 18

మహాకుంభమేళాలో జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ పుణ్య స్నానమాచరించారు ఈ సందర్భంగా రాకేశ్ జైస్వాల్ మాట్లాడుతూ మహా కుంభమేళా అద్భుతం అని ఇప్పటివరకు 50 కోట్లకు పైగా ప్రజలు కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానాలు ఆచరించడం సంతోషకరమన్నారు. **– అబిడ్స్, ఫిబ్రవరి 18**